
కుభీర్ : హంపోలిలో ఓటు అభ్యర్థిస్తున్న విఠల్‌రెడ్డి


ముథోల్ : బోరిగాంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


భైంసా : ఎమ్మెల్యే విఠల్‌రెడ్డితో భట్టిగల్లీ వాసులు

# మరోసారి ఆశీర్వదించండి

- మరింత ఉత్సాహంగా పని చేస్తా
- ముథోల్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి
- పలుచోట్ల ఇంటింటా ప్రచారం
- ప్రజల బ్రహ్మరథం


తానూర్ : కోలూర్‌లో ప్రచారం చేస్తున్న డాక్టర్ పడకంటి రమాదేవి, బీఆర్ఎస్ నాయకులు


భైంసాటౌన్ : పాంగ్రిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కుభీర్, నవంబర్ 8 : తనను మరోసారి ఆశీర్వదించండి.. మరింత ఉత్సాహంగా పని చేస్తా అని ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. హంపోలి, సొనారి గ్రామాల్లో బుధవారం ఆయన మండల పార్టీ అధ్యక్షుడు ఎన్నీల అనిల్, కుభీర్ సర్పంచ్ మీరా, విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ మొహియుద్దీన్, సహకార సంఘం చైర్మన్ రేకుల గంగాచరణ్, మాజీ జడ్పీటీసీ శంకర్ చౌహాన్, ఏఎంసీ చైర్మన్ కందూర్ సంతోష్, కోఆప్షన్ సభ్యుడు మోరే దత్తహరి పటేల్ తదితర నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ప్రతి ఇంటి వద్ద మహిళలు ఆయనకు మంగళ హారతులతో స్వాగతం పలికి తిలకం దిద్దారు. ప్రజల దీవెనలు ఉండాలని విఠల్‌రెడ్డి కోరారు. మాలేగాం, పార్డి(కే) హంపోలి సర్పంచ్‌లు మహిపాల్‌రెడ్డి, ఆకుల గంగాధర్, నర్సారెడ్డి, వైస్ చైర్మన్ మెంచు రమేశ్, డాక్టర్ బీ పెంటాజీ, జీ రమేశ్, సంజయ్ చౌహాన్, సర్పంచ్ నర్సారెడ్డి, దొంతుల రాములు, కదం దిగంబర్ పటేల్, పాంగ్ర దిగంబర్ పటేల్, ఇక్రం, గడ్డం సంజీవ్, బాబు మాజీ సర్పంచ్, రిటైర్డ్ ఎస్ఐ శాంతారాం, సాహెబ్‌రావు, దత్తుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో పలువురి చేరిక**

కుభీర్, నవంబర్ 8 : రంజినీ గ్రామంలో బుధవారం ఆయా పార్టీలకు చెందిన గిరిజన, యాదవులు, వడ్డెర, కుర్మ, కులానికి చెందిన 50 మంది యువకులు, 50 మంది పద్మశాలీ సంఘం సభ్యులు ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికీ ఆయన ఆహ్వానం పలికారు. సొనారి నుంచి రంజినీ వరకు రోడ్‌షో నిర్వహించారు. శాటల్‌వార్ అనిల్ కుమార్ అధ్వర్యంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు పెద్దరాముల గంగాధర్, మాలేగాం మల్లయ్య, మక్కల్ సాయినాథ్, రాటి బాబన్న, కీని రమేశ్, మేస్త్రీ హన్మాండ్లు, రాథోడ్ బాపూరావు, అర్జున్ నాయక్, విఠల్, అంగర్వార్ చిన్నన్నతో పాటు వంద మంది పార్టీలో చేరారు. గడ్డం సంజీవ్, బీఆర్ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి, విలాస గాదేవార్, మండల అధ్యక్షుడు ఎన్నీల అనిల్, సాహెబ్‌రావు, కందూర్ సంతోష్, కల్యాణ్, తెనుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

**భైంసాలో..**

భైంసా, నవంబర్ 8 : భైంసాలోని సంజీవ్‌రెడ్డి ఫ్యాక్టరీలో మంగళవారం రాత్రి పెండ్‌పెల్లి, భట్టి గల్లీ, భైంసా పట్టణానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా బీఆర్ఎస్ పాలన కొనసాగుతుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు విలాస్ గాదేవార్, పెండ్‌పెల్లికి చెందిన మైనార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణ, పలువురు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌ను ఆదరించండి**

భైంసా, నవంబర్ 8 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆదరించాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ హైమద్ పేర్కొన్నారు. బుధవారం భైంసాలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చాలన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణ, సీనియర్ నాయకులు మురళీ గౌడ్, విలాస్ గాదేవార్, ప్రధాన కార్యదర్శి తోట రాము, రమేశ్ మాశెట్టి వార్, ప్రసన్నజిత్ ఆగ్రే, కాండ్లి సాయినాథ్, సూరి, ఆళా, భోజన్న ఉన్నారు.

**పాంగ్రిలో..**

భైంసాటౌన్, నవంబర్ 8 : పాంగ్రి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సూర్యకాంత్ రెడ్డి మాట్లాడుతూ కాప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నాయకులు మేరాజ్, రాందాస్, రాంకుమార్, ముత్యం రెడ్డి, ఉప సర్పంచ్ ఈశ్వర్ దగ్డే, కారోబార్ నారాయణ, సర్పంచ్‌లు శ్రీనివాస్, దుప్పె గణేశ్, ప్రసాద్ పటేల్, కోఆప్షన్ సభ్యుడు గజానంద్, సంజీవ్ పాటిల్, సచిన్ పటేల్, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాహెబ్ రావు, రావుల పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం**

తానూర్, నవంబర్ 8 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ నాయకురాలు డాక్టర్ పడకంటి రమాదేవి అన్నారు. బుధవారం జౌలా(కే), కోలూర్, కోలూర్‌తండా గ్రామాలోల కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. హంగిర్గా సొసైటీ చైర్మన్ నారాయణ్‌రావు పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావు, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చంద్రకాంత్‌యాదవ్, కోఆప్షన్ సభ్యుడు గోవింద్‌పటేల్, సర్పంచ్‌ల మండల సంఘం అధ్యక్షుడు తాడేవార్ విఠల్, సర్పంచులు చంద్రకళశ్రీనివాస్‌రెడ్డి, సంతోష్‌పటేల్, అబ్దుల్ గనీ, పుండ్లిక్, శ్యామ్‌రావు పటేల్, మొగిలి ఎంపీటీసీ లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, బండారే పోశెట్టి, మౌలాఖాన్, బాలాజీ, భగవాన్ పవార్, భీంపవార్, అఠల్ దేవీదాస్, ఆసమ్ మాధవ్, వీరేశ్, జంగు పోతన్న, దిగంబర్ పటేల్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అర్లి గొడిసెరాలో..**

లోకేశ్వరం, నవంబర్, 8 : మండలంలోని అర్లి గొడిసెరా గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భుజంగ్ రావు పటేల్, స్థానిక సర్పంచ్ గంగాధర్, ఎంపీటీసీ దత్తు పటేల్, సర్పంచ్ దిగంబర్, నాయకులు సుదర్శన్ రెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

**బోరిగాంలో..**

ముథోల్, నవంబర్ 8 : మండలంలోని బోరిగాం గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను సీఎం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నాయకులు మురళి, జై భీం, ఎంపీటీసీ ఆత్మ స్వరూప్, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, విశ్వంబర్ కార్యకర్తలు ఉన్నారు.

**కుంటాలలో..**

కుంటాల, నవంబర్ 8 : మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. గడపగడపకు మ్యానిఫెస్టోను అందజేశారు. పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తు, జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, ప్యాక్స్ చైర్మన్ గజ్జారాం, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ముజిగే ప్రవీణ్, రైతు బంధు సమితి అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఆత్మ మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి, దశరథ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు సబ్బిడి రాకేశ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖదీర్, బీఆర్ఎస్వీ అధ్య క్షుడు ఒడ్నం అనిల్, జాగృతి అధ్యక్షుడు భోగ లక్ష్మణ్, నాయకులు డీ వెంకటేశ్, హైమద్ పాషా, తాటి మహేశ్, మహిపాల్, అమెడ సాయన్న, చంద్రకాంత్, గోనె గజ్జారాం, దాసరి కిషన్, శ్రీకర్ రెడ్డి ఉమ్రి శ్రీధర్, జుట్టు మహేందర్, పెద్దిం టి పోశెట్టి, పవార్ రాజు, దత్తు, శివకు మార్, సదాశివ్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, భాస్కర్, నితిన్ పాల్గొన్నారు.

**బాసరలో..**

బాసర, నవంబర్ 8 : మండల కేంద్రంలోని రవీంద్రపూర్, శారదనగర్ కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎన్నికల్లో ముథోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.


కుభీర్ : రంజినీ గ్రామంలో విఠల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పద్మశాలి సంఘం సభ్యులు


లోకేశ్వరం : మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


బాసర : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కుంటాల : ప్రచారంలో పాల్గొన్న నాయకులు